GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
సోమవారం 7 -7-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# తొలి ఏకాదశి 'తెలుగు వారి తొలి పండుగ'

- గోదావరి స్నానాలు..ప్రత్యేక పూజలు
- ఆధ్యాత్మికంగా మారిన శివ'ఆలయాలు



3లో

# భక్తిశ్రద్ధల మధ్యలో ఘనంగా మొహరం వేడుకలు

- పీర్ల కొట్టంకు గేటు బహుకరించిన పాలకూరీ నరసింహ గౌడ్ దంపతులు
- కులమతాలకతీతంగా మొహరం వేడుకలు
- మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్
- దాతలను సన్మానించిన కమిటీ సభ్యులు



5లో



# నిరుపేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు
- మహిళలకు 5 సంవత్సరాల్లో లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు పంపిణీ
- 8 వేల కోట్ల రూపాయలతో యువ వికాసం పథకం అమలు

2లో

నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పాలన సాగిస్తున్నదని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు.లిరాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదివారం ముదిగొండ మండలంలో పర్యటించారు. పెద్దమండవ గ్రామంలో 11 కోట్లతో చేపట్టిన పెదమండవ నుండి వల్లభి ఆర్ అండ్ బి రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

# ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు..!

- వనపర్తి జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం తొలి ఏకాదశి పూజలను ఘనంగా నిర్వహించారు.
- తొలి ఏకాదశి సందర్భంగా ఎమ్మెల్యే దంపతుల ప్రత్యేక పూజలు స్వామివారికి లక్ష తులసి పుష్పార్చన

**వనపర్తి క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి శారదా దంపతులు వనపర్తి వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన దంపతులకు ఆలయ ప్రధాన అర్చకులు రఘునాధచార్యులు ఆధ్వర్యంలో పూర్ణకుంభం తో వేద పండితులు మహిళలు సంకీర్తనల, నృత్యాలతో ఘనంగా స్వాగతం పలికారు ఈ సందర్భంగా దంపతులిద్దరిని ఆలయ పండితులు వేద ఆశీర్వాదాలు అందించారు ఈ కార్యక్రమంలో మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# అభివృద్ధికి చేయూతనివ్వండి.

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** మండలంలోని దామెర భీమనపల్లి గ్రామ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ, మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మాజీ ఎంపీటీసీ సిలివేరు విష్ణు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా మునుగోడు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను సిలివేరు విష్ణు కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దామెర భీమనపల్లి గ్రామంలో రోడ్లు చెడిపోవడంతో, వర్షం పడితే నీరు నిల్వ ఉండి ప్రజల రాకపోకలకు

మిగతా 2లో

# నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వ పాలన

**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి) :** బాణాపురం గ్రామంలో 10 లక్షలతో నిర్మించనున్న లైబ్రరీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం వనవారి కిష్టాపురం లోని ఎస్.వి. కన్వెన్షన్ హాల్ లో 541 మంది ముదిగొండ మండల ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఒక్కో నియోజకవర్గానికి 3 వేల 500 చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల 50 వేల ఇండ్లను 22 వేల 500 కోట్లతో మొదటి విడతలో ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. గత పాలకులు 10 సంవత్సరాల పాటు పాలన చేసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి పేదలకు అందించడంలో వైఫల్యం చెందారని అన్నారు.లిరాష్ట్ర వ్యాప్తంగా ఖమ్మం నుంచి ఆదిలాబాద్ కు పాదయాత్ర నిర్వహించిన సమయంలో పేదలకు ఇచ్చిన మాట నేడు నెరవేరుస్తున్నామని అన్నారు. నిరుపేదలకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని అన్నారు. గౌరవప్రదంగా గడిపేందుకు సొంతింటి అవసరం చాలా ఉందని అన్నారు. తొలి ఏకాదశి వంటి పండుగ రోజు నాడు పేదలకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రతి రూపాయి ఆదా చేస్తూ పేదలకు ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. రేషన్ కార్డుదారు కుటుంబాలకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, అనారోగ్యంతో బాధపడే పేదల కోసం ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు చేశామని అన్నారు.10 సంవత్సరాల పాటు గత ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు అందించలేదని, ప్రజా ప్రభుత్వం సంవత్సరానికి 20 వేల కోట్ల వరకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని, 5 సంవత్సరాల పాటు మహిళలకు లక్ష కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేయనున్నట్లు అన్నారు. మహిళలకు రాష్ట్రంలో ఎక్కడికి ప్రయాణం చేసినా ఉచితంగా వెళ్ళే విధంగా ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని తెలిపారు. పిల్లలకు ఆంగ్ల బోధన విధానంలో విద్య అందించేందుకు యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం జరుగుతున్నాయని అన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ గృహాలకు సరఫరా చేస్తున్నామని అన్నారు. లి21 వేల కోట్ల రూపాయలతో రైతులకు 2 లక్షల రుణ మాఫీ పూర్తి చేశామని అన్నారు. రైతుకు పెట్టుబడి సహాయం క్రింద ఎకరానికి 12 వేల రూపాయల రైతు భరోసా అమలు చేస్తున్నామని మొదటి విడత 9 రోజులలో 9 వేల కోట్లు చెల్లించామని, ఇప్పటివరకు మొత్తం 17 వేల 500 కోట్ల రూపాయలు అందించామని అన్నారు. భూమి లేని రైతు కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నామని చెప్పారు. గురుకులాల్లో 40 శాతం డైట్ చార్జీల పెంపు, 56 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని, రాజీవ్ యువ వికాసం క్రింద 8 వేల కోట్ల రూపాయలతో స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గిరిజనులకు ఇందిరా గిరి జల వికాసం పథకం క్రింద పోడు భూముల అభివృద్ధి, సోలార్ విద్యుత్ పానెల్స్ ఏర్పాటు చేశామని అన్నారు. రెప్ప పాటు కూడా కరెంటు పోకుండా విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. వ్యవసాయ పంపు సెట్లకు ఇప్పటి వరకు 17 వేల 500 కోట్ల రూపాయలు ప్రభుత్వం చెల్లించిందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం 6 వేల కోట్లు చెల్లించామని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల కారణంగా పేదలకు మిగులుతున్న డబ్బులు జాగ్రత్తగా జమ చేసుకుంటే పేదరికం తగ్గిపోతుందని అన్నారు. పేదలు సొంత ఇంటి నిర్మాణం పూర్తి చేసుకుని గృహ ప్రవేశానికి పిలిస్తే తప్పనిసరిగా వస్తామని అన్నారు. లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను నాణ్యమైన సామాగ్రి వాడుతూ చేపట్టాలని, 10 కాలాల పాటు మనం నిర్మించిన ఇండ్లు మనకు ఉపయోగపడాలని, ఇంటి నిర్మాణానికి అవసరమైన సిమెంట్, స్టీల్, ఇటుకలు వంటి సామాగ్రి ధరలు పెరుగకుండా మండల స్థాయిలో అధికారులు నియంత్రించాలని డిప్యూటీ సీఎం ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్.ఈ. యాకోబు, హౌసింగ్ పి.డి. శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి ఎన్. విజయలక్ష్మి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## స్నేహితుని కుటుంబానికి సహాయం

**ఆపదలో కుటుంబానికి అండగా నిలిచిన పదో తరగతి దోస్తులు**

**క్రైం మిర్రర్ తుంగతుర్తి:** చిన్ననాటి స్నేహితులు జీవితాంతం గుర్తుంటారు. స్నేహం అంటే కేవలం స్కూలు, కాలేజీ దాటే వరకే కాదు.. మనం ఈ లోకాన్ని విడిచి వెళ్లిన తర్వాత కూడా తోడుంటుందని చాటి చెప్పారు చిన్ననాటి దోస్తులు. మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన చిటిపాక శ్రీధర్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. 2000- 2001లో పదో తరగతి కలిసి చదువుకున్న స్నేహితులు స్నేహం అంటే కేవలం స్కూలు, కాలేజీ దాటే వరకే కాదు మనం ఈ లోకాన్ని విడిచి వెళ్లిన తర్వాత కూడా తోడుంటుందని చాటి చెప్పారు స్నేహితులు.తమ స్నేహితుని కుటుంబానికి మేమున్నామనే భరోసా కల్పించాలనుకున్నారు. అంతా కలిసి ఆ కుటుంబానికి బాసటగా నిలిచారు.కుటుంబ ఆర్థిక ఇబ్బందుల గురించి తెలుసుకున్న సహ విద్యార్థులు మృతుడి కుటుంబానికి సాయం చేయాలనే సంకల్పంతో రూ.11000 వేల నగదును సేకరించి ఆదివారం శ్రీధర్ సతీమణి కి అందజేసి స్నేహం గొప్పతనాన్ని చాటి చెప్పారు. సహాయం అందించిన వారిలో పోలీస్ కానిస్టేబుల్ గుండగాని ఎల్లయ్య, మాదరబోయిన, రవి, గుండగాని ప్రభాకర్,కొండగడుపుల రవి, తప్పట్ల శ్రీనివాస్, మహేష్, నిర్మల, సంతోష్, సుధాకర్, స్వరూప, తునికి నగేష్, పూలమ్మ, సుజాత, రజిత తదితరులు ఉన్నారు.

## మాజీ ఎంపిపి గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**హాజరైన మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సుశీల ఫౌండేషన్ చైర్మన్ లక్ష్మి**

**సంస్థాన్ నారాయణపురం, జూలై 06(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల లోని మల్కాపురం ఆందోల్ మైసమ్మ దేవస్థానంలో సంస్థాన్ నారాయణపురం మండల మాజీ ఎంపీపీ గుత్త ఉమా ప్రేమ్చందర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అలాగే కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్మన్ కోమటిరెడ్డి లక్ష్మీ విచ్చేసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి అనంతరం చౌటుప్పల్, నారాయణపురం మండల కాంగ్రెస్ కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు ఆమెకు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇలాంటి వేడుకలను మరెన్నో జరుపుకోవాలని మండల అభివృద్ధికి ఇంకా ఎన్నో పదవులతో అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు



## అభివృద్ధికి చేయూతనివ్వండి.

(మొదటి పేజీ తరువాయి)

అంతరాయం కలుగుతుందన్నారు. దోమలు, ఈగలు వాలి ప్రజల రోగాల బారిన పడే ప్రమాదం ఉన్నదన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని, డ్రైనేజ్, అంతర్గత సిసి రోడ్లకు నిధులు మంజూరు చేయాలని కోరారు. దామెర భీమనపల్లి గ్రామం నుండి సరంపేట, శివన్నగూడ వరకు రోడ్డును త్వరితగతిన పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. గ్రామం నుండి తానేదార్పల్లి రోడ్ వెంట వందల మంది రైతులు, ప్రయాణికులు వెలుతుంటారని, ఆ రోడ్ పూర్తిగా చెడిపోయి ప్రజల రాకపోకలకు ఇబ్బందిగా మారిందని,ఆ రోడ్డును బిటి రోడ్ గా మార్చాలని కోరారు. గ్రామం నుండి పెద్దమ్మ గుడి రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టాలని, ఊరి నుండి గంగాభవాని గుడి రోడ్డుకు నిధులు కేటాయించాలని, గ్రామానికి ఇంచార్జి గ్రామ పంచాయతీ కార్యదర్శి కావడంతో గ్రామ సమస్యలను పట్టించుకోకపోవడం వలన, పారిశుధ్యం లోపించిందని, కావున రెగ్యులర్ గ్రామపంచాయతీ కార్యదర్శిని నియమించగలరని వినతిలో పేర్కొన్నారు. గ్రామంలో వీధి లైట్లు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, వీధి దీపాలను అమర్చుటకు చర్యలు తీసుకోగలరని కోరారు. నల్గొండ నుండి చండూర్ దామెర భీమనపల్లి గ్రామం మీదుగా మర్రిగూడ, మాల్ కు వెళ్లే విద్యార్థులకు పాఠశాలల, కళాశాలల సమయానికి బస్సు సౌకర్యం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, సమయానికి బస్సు సౌకర్యం కల్పించి, సమస్యలతో కూడుకున్న వినతి పత్రాన్ని శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి సిలివేరు విష్ణు వినతి పత్రం అందచేసారు.

## ఆర్యవైశ్యులు సమాజసేవలో రాణించినప్పుడే గుర్తింపు

**క్రైమ్ మిర్రర్ తుంగతుర్తి :** ఆర్యవైశ్యులు సమాజ సేవలో రాణించినప్పుడే గుర్తింపు లభిస్తుందని ఆర్యవైశ్య మహాసభ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో గౌరవ మాజీ అధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆర్యవైశ్య మండలం మహాసభ సంఘం నూతన కమిటీ వాసవి క్లబ్ నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గంలో ఆర్యవైశ్య సంఘం మహాసభ మండల అధ్యక్షుడు ఈగ నాగన్న ప్రధాన కార్యదర్శి గుండా శ్రీనివాస్ కోశాధికారిగా మాశెట్టి వెంకన్న వాసవి క్లబ్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శిగా బండారు శేషు కోశాధికారిగా తల్లాడ శ్రీనివాసులను ఎన్నుకొని శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘం అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. రానున్న రోజుల్లో రాజకీయ పదవుల పోటీలో ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండారు దయాకర్ ,గుమ్మడవెల్లి సోమన్న, తల్లాడ కేదారి, ఈగ లక్ష్మయ్య పోలవరపు సంతోష్, ఓరుగంటి అంతయ్య, గోపారపు సత్యనారాయణ బుద్ద వీరన్న, ఈగ మల్లయ్య ,ఈగ శ్రీను కృష్ణమూర్తి తాప్సి ఆనంద్, ,తల్లాడ నారాయణ, తల్లాడ శ్రీను బండారు సోమన్న తదితరులు పాల్గొన్నారు



# తొలి ఏకాదశి 'తెలుగు వారి తొలి పండుగ'

**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** ఏ మంచి పని ప్రారంభించినా ఏకాదశులకోసం ఎదురుచూడటం ప్రజలకు అలవాటు. ఏడాది పొడుగునా ఉండే 24 ఏకాదశుల్లో, ఆషాఢ శుక్ల ఏకాదశి తొలి ఏకాదశిగా పరిగణిస్తారు.

**తెలుగువారి తొలి పండుగ 'తొలి ఏకాదశి'**

మనకు ఒక ఏడాదిలో మొత్తం 24 ఏకాదశులు వస్తాయి. అందులో ఆషాఢ శుద్ధ ఏకాదశిని తొలి ఏకాదశి అంటారు. దీనినే పేలాల పండుగ అని కూడా అంటారు. ఈ నాటి నుంచి శ్రీమహావిష్ణువు క్షీరసాగరంలో శేషతల్పం మీద శయనిస్తాడు. అందుకే దీనిని శయనైకాదశి అని కూడా అంటారు. ఈ ఏడాది జులై 6వ తేదీ ఆదివారం రోజు ఆషాఢ శుద్ధ ఏకాదశి తిథి ఉంది కాబట్టి ఈ రోజునే తొలి ఏకాదశి పండుగ జరుపుకోవాలని పంచాంగ కర్తలు సూచిస్తున్నారు. ఈ రోజు ఉదయం 5 గంటల నుంచి 9 గంటల వరకు పూజకు శుభ సమయం.

**పితృదేవతల ప్రీతి కోసం పేలాల పిండి**

ఇక తొలి ఏకాదశి రోజున మరొక విశేషం ఏమిటంటే ఈ రోజున పేలాల పిండిని తప్పక తినాలని అంటారు. పేలాలు పితృదేవతలకు ఎంతో ఇష్టమైనవి. అందువల్ల ఈ రోజు మన పితృదేవతలను గుర్తు చేసుకోవడం మన బాధ్యత. అలాగే ఆరోగ్యపరంగా బయటి ఉష్ణోగ్రతలకు అనుగుణంగా శరీరం అనేక మార్పులకు లోనవుతుంది. గ్రీష్మ రుతువు ముగిసిన తర్వాత వర్ష రుతువు ప్రారంభమయ్యే ఈ కాలంలో శరీరానికి పేలాల పిండి వేడిని కలగజేస్తుంది. అందువల్ల ఈరోజున దేవాలయాల్లోనూ ఇళ్ల వద్ద పేలాల పిండిని ప్రసాదంగా పంచుతారు.

## విష్ణుమూర్తి ని పూజించాలి : నాగేశ్వర శర్మ

తొలి ఏకాదశి విష్ణుమూర్తికి అత్యంత ప్రీతికరమైనది. ఈ పర్వదినం రోజున ఉదయాన్నే తలారా స్నానం చేసి శ్రీ లక్ష్మీ నారాయణులను భక్తి శ్రద్ధలతో పూజించాలి. ఉండగలిగిన వారు రోజంతా ఉపవాసం ఉంటే మంచిది. పూజా మందిరాన్ని శుభ్రం చేసుకుని గంధం కుంకుమలతో శ్రీలక్ష్మీనారాయణుల విగ్రహాలను అలంకరించాలి. తొలి పండుగ కాబట్టి ఇంటి గుమ్మానికి మామిడి తోరణాలు కట్టుకుంటే మంచిది. ఆవునేతితో దీపారాధన చేసి, పసుపు రంగు పువ్వులతో, తులసి దళాలతో, అక్షింతలతో శ్రీమన్నారాయణుని పూజించాలి. పులిహోర, చక్రపొంగలి, కొబ్బరికాయ, అరటిపండ్లు వంటి నైవేద్యాలు సమర్పించాలి.





## ఏబీవీపీ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** జాతీయ విద్యార్థి దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏబీవీపీ ఆధ్వర్యంలో ఆదివారం కల్వకుర్తి పట్టణంలోని వివిధ వసతి గృహాల్లో విద్యార్థులతో కలిసి స్వచ్ఛభారత్ కార్యక్రమంలో నిర్వహించారు. నగర కార్యదర్శి వంశీ మాట్లాడుతూ.. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 76 వసంతాలు పూర్తిచేసుకుని 77వ ఆవిర్భావ దినోత్సవం నిర్వహిస్తున్న సందర్భంగా వివిధ విద్యార్థి వసతి గృహాలలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రత పట్ల అవగాహన కలుగుతుందన్నారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ విద్యార్థుల సమస్యల పైన పోరాటమే కాకుండా విద్యార్థులను ఒక దేశభక్తులుగా క్రమశిక్షణగా తీర్చిదిద్దు తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర సంయుక్త కార్యదర్శి హరికృష్ణ, నగర కార్యవర్గ సభ్యులు దేవ సింగ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తుమ్మలపల్లి దేవస్థానం నందు ఘనంగా వన మహోత్సవ కార్యక్రమం

**చండూరు, క్రైమ్ మిర్రర్ :** కమిషనర్ దేవదాయ శాఖ హైదరాబాద్ వారి ఆదేశాల ప్రకారం శ్రీ రామలింగేశ్వర స్వామి తుమ్మలపల్లి దేవస్థానం నందు ఆదివారం వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ముందుగా దేవాలయంలో తొలి ఏకాదశి పండుగ సందర్భంగా రామలింగేశ్వర స్వామికి అభిషేకాలు చేసి, ఘనంగా పూజలు నిర్వహించారు. తదుపరి దేవాలయ ప్రాంగణం నందు రావి చెట్టు, మర్రిచెట్టు, వేప చెట్టు, కానుగ చెట్టు, ఖర్జూర చెట్ల మొక్కలను నాటారు. వచ్చిన భక్తులకు దేవాలయ కమిటీ స్వామివారి ప్రసాదమును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు, ఆలయ చైర్మన్ గుండ్రెడ్డి రమ్య రామలింగారెడ్డి, ధర్మకర్తలు బోయపల్లి రాములు, జిల్లా నరసింహా, కురుపాటి వెంకటమ్మ, ముత్తయ్య, ఆలయ కార్యనిర్వ అధికారి అంబటి నాగిరెడ్డి, మాజీ చైర్మన్ గజ్జల కృష్ణారెడ్డి, చండూరు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కురుపాటి శేఖర్, గుండ్రెడ్డి సంజీవరెడ్డి, గుండ్రెడ్డి సురేందర్ రెడ్డి, కురుపాటి సుదర్శన్, కురుపాటి నాగరాజు, భూతరాజు లింగయ్య, నాంపల్లి వెంకటేష్, ఆలయ అర్చకులు కారువంగ శంకర్ శర్మ, హరి ప్రసాద్ శర్మ తదితరులు పాల్గొన్నారు.



# కొనసాగుతున్న ఉచిత కంటి వైద్య శిబిరం

### ఎద ప్రజల కంట్లో వెలుగులు నింపుతున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

### మానవతా ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ రమ్య

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కంటి సమస్యతో బాధపడుతున్న ఎందరో పేద ప్రజల కన్నుల్లో వెలుగులు నింపుతున్న గొప్ప వ్యక్తి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అని మానవతా ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ రమ్య కొనియాడారు. ఐక్యత ఫౌండేషన్ శంకర్ నేత్రాలయ సంయుక్త ఆధ్వర్యంలో కల్వకుర్తి పట్టణంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరం ఆదివారం రెండవ రోజు విజయవంతంగా కొనసాగింది. రెండవ రాజు వైద్య శిబిరాన్ని సందర్శించిన డాక్టర్ రమ్య.. పేద ప్రజల కోసం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి చేస్తున్న సేవలను కీర్తించారు. పేదలకు అందనంత ఎత్తులో ఉన్న కంటి శస్త్ర చికిత్సలను ఉచితంగా అందజేస్తూ వారి హృదయాల్లో చెరగని ముద్ర వేసుకుంటున్నారని కొనియాడారు. కంటి సర్జరీలతో పాటు ఉచిత అద్దాల పంపిణీ కూడా చేస్తూ ప్రతి ఒక్కరి కంటి సమస్యకు పరిష్కారం చూపేప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. వైద్య శిబిరానికి వచ్చిన ప్రజలతో చికిత్సలకు సంబంధించిన వివరాలను తెలుసుకొని వారికి, ఉచిత కంటి శస్త్ర చికిత్సలు వాటి అవశ్యకతను వివరించి, ఈ సదవకాశాన్ని అందరికీ చెప్పాలని సూచించారు. కల్వకుర్తి పరిసర ప్రాంత ప్రజలందరు కూడా ఈ ఉచిత కంటి వైద్య శిబిరం సేవలు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. రెండవ రోజు ఉచిత కంటి వైద్య శిబిరానికి 600మంది వరకు హాజరయ్యారు.



వీరిలో 440 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 28 మంది పేషెంట్లను కంటి శుక్లాల సర్జరీ అవసరమని గుర్తించి 263 మందికి ఉచిత కంటి అద్దాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మానవతా ఫౌండేషన్ సభ్యులు సందీప్, ప్రవీణ్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు, నరేందర్ గౌడ్, జైపాల్ రెడ్డి, యూసఫ్, రఘు, గణేష్, రమేష్ నాయక్, శ్రీపతి, శేఖర్, రాఘవేందర్, శ్రీను, నాగిళ్ల శివ, మహేష్, భాస్కర్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## డా.బాబు జగ్జీవన్ రామ్ గారి వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన బంగారు దీపక్...!

**జగిత్యాల జిల్లా బ్యూరో క్రైమ్ మిర్రర్):** భీమరం మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం ఉమ్మడి మేడిపల్లి మండలం అధ్యక్షులు బంగారు దీపక్ జగ్జీవన్ రామ్ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. స్వాతంత్ర సమరయోధులు,సామాజిక న్యాయ సాధకుడు, అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన సంఘ సంస్కర్త,హరిత విప్లవంలో కీలక భూమిక పోషించిన భారత మాజీ ఉప ప్రధానమంత్రి డా.బాబు జగ్జీవన్ రామ్ గారి ఆశయాలు సాధిద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో. భీమరం సొసైటీ చైర్మన్ కానుగంటి శ్రీనివాస్. మాజీ సర్పంచ్ సుధావేణి భూమేష్ గౌడ్. రంగాపూర్ గంగాధర్. కాటిపల్లి మహేష్. కానుగంటి శ్రీనివాస్. సాకలి నరసయ్య. ఎర్ర పెద్ద అంజయ్య. కంచి రమేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా అష్టోత్తర శత కలసాభిషేకం

**నిజాంపేట్, క్రైమ్ మిర్రర్:** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ పరిధిలోని శ్రీ మహాగణపతి దేవాలయంలో తొలి ఏకాదశి పర్వదిన సందర్భంగా ఆదివారం 108 కలశాలచే అష్టోత్తర శత కలశాభిషేకం పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శ్రీ మహాగణపతి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఉదయం శివ కిరణ్ శర్మ, ఆలయ పూజారి సందీప్ శర్మ లచే 108 కలశాలకు ప్రత్యేక పూజ నిర్వహించి శ్రీ మహాగణపతి స్వామి వారికి భక్తులచే అభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామివారికి సహస్ర దుర్వార్చన (గరిక పూజ), పంచ హారతి నక్షత్ర హారతి విశేషాది పూజా కార్యక్రమాన్ని అత్యంత వైభవపేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని భక్తులు తిలకించి ఆనంద పరవశంలో మునిగిపోయారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోలన్ రాజశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ చిట్ల దివాకర్, ప్రగతి నగర్ నాయకులు సాంబశివరెడ్డి, శ్రీ మహాగణపతి ఉత్సవ సమితి అధ్యక్షుడు బొట్ల తిరుపతి, ఉపాధ్యక్షుడు సందీప్, ప్రధాన కార్యదర్శి శరత్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి వేముల శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు శివరామకృష్ణ, విజయ భాస్కర్ రెడ్డి, సాయి సుబ్బారావు, కోశాధికారి దార్కోల్ శ్రీనివాసరావు, సభ్యులు జానకిరామ్, తోట శ్రీకాంత్ పటేల్, మెరుగు రమేష్, రాంపుల్లారెడ్డి, మహిళా కమిటీ సభ్యులు పద్మ గౌడ్, బొట్ల సుజాత, జ్యోతి శరణ్య, రశ్విత, సునీత, జయంతి, రాజేశ్వరి, జ్యోతి, సరిత, లావణ్య, దుర్గాదేవి డివిజన్లోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



# బడి అంటే గుడితో సమానం : ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి






- సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు
- ప్రభుత్వ బడులపై నమ్మకం కలిగించే విధంగా ముందుకు వెళ్తాం

**మునుగోడు క్రైమ్ మిర్రర్:** మునుగోడు నియోజకవర్గంలోనీ 62 ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి పదవ తరగతిలో పాఠశాలలో మొదటి ,ద్వితీయ, తృతీయ స్థాయిలో నిలిచిన 169 మంది విద్యార్థిని విద్యార్థులకు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతిభ పురస్కారాలు అందజేశారు..మొదటి బహుమతి 15వేల రూపాయలు,ద్వితీయ బహుమతి 10000 రూపాయలు ,తృతీయ బహుమతి 7500 నగదు .మొత్తం 21 లక్ష రూపాయలు నగదు బహుమతి తోపాటు ప్రతిభా పురస్కారాలను సుశీలమ్మ ఫౌండేషన్ చైర్మన్ కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తో కలిసి విద్యార్థులకు అందజేశారు. ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలనే దృక్పథంతో ముందుకు వెళ్తున్నామని, సమాజంలో ఉన్నత స్థాయిలో ఉన్న వాళ్లంతా ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వాళ్లే అని గుర్తుకు తెచ్చారు.. విద్యార్థులకు సహకారం అందించడానికి సుశీలమ్మ ఫౌండేషన్ ఎప్పుడూ ముందు ఉంటుందని భరోసా ఇచ్చారు. వివిధ మండలాల విద్యాధికారులు ,విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# యువత విద్యతోపాటు క్రీడారంగంలో రాణించాలి

- పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ




**కూకట్ పల్లి, జులై 06 (క్రైమ్ మిర్రర్) :** యువత విద్యతో పాటు క్రీడారంగంలో కూడా రాణించి భారతదేశానికి వన్నె తీసుకురావాలని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ డివిజన్ రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి యువతకు ఆదివారం క్రీడా సామాగ్రిని అందజేశారు. అనంతరం జనంపల్లి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలకు క్రీడలు ఎంతో ముఖ్యమని వారి అవసరాలకు క్రీడా సామాగ్రి ఎమ్మెల్యే ఇవ్వటం చాలా సంతోషకరంగా ఉందని, ఎమ్మెల్యే కి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సూర్యనారాయణ, శ్రీధర్, లక్ష్మీనారాయణ, శ్రీనివాసరావు, జి ప్రసాద్, యూత్ కమిటీ సభ్యులు భార్గవ్, నందు, రిత్విక్, సాయి, కళ్యాణ్ పాల్గొన్నారు.

# శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా తొలి ఏకాదశి పర్వదిన వేడుకలు

- ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ కార్పొరేటర్ పగడాల బాబురావు

**కూకట్ పల్లి, జులై 06 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలాజినగర్ డివిజన్ పరిధిలోని ఆంజనేయ నగర్ లో గల శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని శ్రీవారిని వేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సీహెచ్ ప్రభాకర్ గౌడ్, ఆంజనేయ నగర్ కాలనీ అధ్యక్షుడు మున్నా, ఆలయ చైర్మన్ పాండు గౌడ్, కృష్ణం రాజు, భాస్కర్ రావు, సుశీల్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



# బాబు జగ్జీవన్ రామ్ పేద ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయం

- టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్

**కూకట్ పల్లి, జులై 06 (క్రైమ్ మిర్రర్) :** దేశ ఉప ప్రధానిగా బాబు జగ్జీవన్ రామ్ పేద ప్రజలకు చేసిన సేవలు కొనియాడదగ్గవని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పేర్కొన్నారు. 38వ వర్ధంతి సందర్భంగా ఆదివారం బాలానగర్ చౌరస్తాలో ఉన్న ఆయన విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి పూలమాలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్టడుగు స్థాయి నుంచి దేశ అత్యున్నత స్థాయికి ఎదిగిన జగజీవన్ రామ్ జీవితం నేటి యువతకు ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, శ్రీకాంత్ పటేల్, శివకుమార్ గౌడ్, మధు గౌడ్, యుగేందర్ ,ప్రసన్న కుమార్, రామ్మోహన్ రావు, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.



## మునుగోడు మండల వ్యాప్తంగా తొలి ఏకాదశి వేడుకలు



**ఆలయాల్లో సత్యనారాయణ స్వామి వ్రతాలు**

**మునుగోడు క్రైమ్ మిర్రర్:** తొలి ఏకాదశి పురస్కరించుకొని మునుగోడు మండల వ్యాప్తంగా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.. ఉదయం వేకువ జాము నుండే భక్తులు ఆలయాల్లో పూజలు చేశారు.. మునుగోడు మండల కేంద్రంలోని ప్రాచీన శివరామ క్షేత్రాలయంలో ప్రధాన అర్చకులు కొండోజు నవీన్ కుమార్ శిష్య బృందం ఆధ్వర్యంలో, భక్త మార్కండేయ ఆలయములో అర్చకులు తిరందాసు ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు.. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.. మునుగోడు మండల ప్రజలు ,అర్చకులు శ్రీరామోజు మహేష్ ,బొల్లోజు శ్రీకాంత్ చారి పాల్గొన్నారు.

## వట్టిపల్లిలో ఘనంగా మొహరం వేడుకలు.



**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** మండలంలోని వట్టిపల్లి గ్రామ పంచాయతీ నందు మొహరం వేడుకలను ఘనంగా నిర్వహించారు. కుల మతాలు బేధాలు లేకుండా గ్రామంలో మొహరం వేడుకలను జరుపుకున్నారు. గ్రామంలో పిరీలతో తిరుగుతూ, భక్తులను ఆశీర్వదిస్తూ సూచనలు చెప్పారు ముస్లిం సోదరులు. హిందూ ముస్లిం బాయ్ బాయ్ అనుకుంటూ అలావ్ చుట్టూ గంతులేస్తూ ఘనంగా పండుగను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ అక్బర్, జహంగీర్, తొంట జానీ, జిలాని, ఖాజా, జాఫర్, జమాల్పురి రవి, సిరికొండ బిక్షం, బూరెల రఘు, గాధగోని జంగిలి, కారింగు శ్రీకాంత్, రహీమ్, ఇంతియాజ్, సల్మాన్, అబ్బాస్, సద్దాం, హైమద్, జానీ, అనిల్, రాజశేఖర్, షఫీ, హాకిమ్ బాయ్, అజ్మత్, నజీర్ గ్రామస్థులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో తొలి ఏకాదశి

**కూకట్ పల్లి, జూలై 06 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తీలోని శ్రీ శ్రీ శ్రీ వీరాంజనేయ శివాలయంలో ఆదివారం తొలి ఏకాదశి పండుగ సందర్భంగా ప్రేత్యేక పూజలు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఆలయ ప్రధాన అర్చకులు వెంకటాచార్యులు, అర్చకులు గంగాధర్ పంతులు ఆధ్వర్యంలో నిర్వహించిన పూజలో ఆలయ కమిటీ సభ్యులతో పాటుగా బస్తీ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమంలో బస్తి అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి, ఆలయ చైర్మన్ పేర్ని. ధర్మారావు, అధ్యక్షులు ఏ.ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి రాపోలు తిరుపతిరెడ్డి, కోశాధికారి పి శంకర్ రెడ్డి, మల్లికార్జు, వెంకటేశ్వర రెడ్డి, జె. వెంకట్ రెడ్డి, డి.తిరుపతిరెడ్డి , వనం ఆంజనేయులు , సురేందర్ రెడ్డి, కే.మహేందర్ రెడ్డితదితరులు పాల్గొన్నారు.

# ముఖర్జీ సేవలు చిరస్మరణీయం – మాధవరం కాంతారావు

**కూకట్ పల్లి, జూలై 06 (క్రైమ్ మిర్రర్) :** ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు డా.శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు భాజపా కార్యాలయంలో ఆపార్టీ కన్వీనర్ శ్రీకర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా భారతీయ జనతా పార్టి కూకట్ పల్లి అసెంబ్లీ బిజెపి ఇంచార్జీ మాధవరం కాంతారావు హాజరై ఆ మహనీయుడి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంతారావు మాట్లాడుతూ ప్రముఖ భారతీయ రాజకీయ నాయకుడు, న్యాయవాది, విద్యావేత్త డా.శ్యామా ప్రసాద్ ముఖర్జీ 1901 జూలై 6న జన్మించారు. ఆయన భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులలో ఒకరు. భారతదేశ స్వాతంత్ర్యం పోరాటం కోసం వివిధ రాజకీయ పార్టీలు, వివిధ భావజాలాలున్నవారంతా కాంగ్రెస్ గొడుగు కిందికి వచ్చి పోరాటం చేశారు. కానీ స్వాతంత్ర్యం తరువాత దేశంలో రాజకీయ శూన్యతను భర్తీ చేయడానికి కాంగ్రెస్ పార్టీకి ప్రత్యమ్నాయం కావాలనే చర్చ దేశవ్యాప్తంగా మొదలైంది. సాంస్కృతిక జాతీయవాదం, జాతీయ సమైక్యత రాజకీయ భావజాలం కోసం భారతదేశం ఆసక్తిగా చూస్తోంది. చివరికి



ఆయనతోనే జనసంఘ్ ఏర్పడటానికి దారితీసింది. ఒకే దేశం ఒకే జండా నినాదంతో అఖండ భారతావని కోసం నినదించిన భరతమాత ముద్దుబిడ్డ, జన్ సంఘ్ వ్యవస్థాపక అధ్యక్షుడు ముఖర్జీ త్యాగాలు దేశం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయాన్ని ప్రధాని మోదీ 370 ఆర్టికల్‌ను రద్దు చేసి పూర్తిచేశాడని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర సోషల్ మీడియా సందీప్ మిశ్రా, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు వినోద్ కుమార్ గౌడ్, బాలానగర్ డివిజన్ మాజీ అధ్యక్షులు జి ఆర్ రమేష్, రవికుమార్, బాల్ నారాయణ, జగదీశ్ చారి, మల్లేష్, ఉదయ్ కుమార్, అశోక్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధల మధ్యలో ఘనంగా మొహరం వేడుకలు

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మునుగోడు మండల వ్యాప్తంగా మొహురం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.మునుగోడులోని పెద్ద పీర్ల కొట్టం కు గ్రామ పంచాయతీ కో ఆప్షన్ సభ్యులు పాలకూరి నరసింహ గౌడ్ రమాదేవి దంపతులు గేటు బహుకరించారు..కమిటీ సభ్యులు దాతలను సన్మానించారు..పీర్ల కొట్టాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.. పాలకూరీ నరసింహ గౌడ్,మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్ తో కలిసి పూజలు నిర్వహించారు.. కులమతాలకు ప్రతీకగా మొహరం వేడుకలు జరుపుకోవడం జరుగుతుంది అన్నారు.. సవారిలకు తమ మొక్కులు సమర్పించి పూజలు నిర్వహించారు...గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.





## కులమతాలకు అతీతంగా జరుపుకునే పండుగ మొహర్రం మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్..

**క్రైమ్ మిర్రర్ కొందుర్గు:** కులమతాలకు అతీతంగా జరుపుకునే పండుగ మొహర్రం అని మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్ అన్నారు కొందుర్గ్ మండల కేంద్రంలో జరిగిన మొహర్రం వేడుకలో పాల్గొన్న కొందుర్గ్ మండల మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా కలిసి నిర్వహించే 'పీర్ల' ఊరేగింపు ప్రజల మధ్య సఖ్యతను, ఐక్యతా భావాన్ని కలిగించే ఈ పవిత్ర మొహర్రం పర్వదినం సందర్భంగా శాంతి, సౌభాగ్యం, మత సామరస్యం వెల్లివిరియాలని ఆకాక్షించారు.. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు తీగలపల్లి గోపాల్, శేఖర్, డ్రైవర్ వెంకటయ్య,మోడ్స్ నర్సింలు,బుడ్డయ్య, గ్రామ ప్రజలు, యువకులు మహిళలు, గ్రామస్తులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**1998-99 బ్యాచ్ చేసుకున్న సిల్వర్ జూబ్లీ**

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యను అభ్యసించిన, 1998-99 పూర్వ విద్యార్థులు ఘనంగా ఆత్మీయ సమ్మేళనాన్ని, ఆదివారం రోజున హైదరాబాదులోని కర్మనఘాట్ శుభం కన్వెన్షన్ హాల్ లో జరుపుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. విద్యార్థులు ఒకరినొకరు పలకరించుకుంటూ, ఆనాటి గురుతులను, చిన్ననాటి బాల్యంలోని మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. వారి బ్యాచ్ సభ్యులలో ఎవరికైనా, ఎలాంటి ఆపద ఉన్నా ఒకరికొకరు తోడున్నామంటూ, ఒక నిధిని ఏర్పాటు చేసుకొని రానున్న భవిష్యత్తు కాలంలో వారి అవసరాలను చేదోడు వాదోడుగా ఉండాలని ప్రతి ఒక్కరూ, ఆపద సమయంలో మనం ఉన్నాము అనే భరోసాను కల్పించాలని అనుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, మల్లప్ప, గులాంనబి మహ్మద్, జీవిత, పూర్వవిద్యార్థులు మాధవాచారి, భావనాబుషి, ప్రభాకర్, ఆకుల సాయికుమార, గిరి ప్రసాద్, కట్కూరి ఆంజనేయులు, గునుగంటి యాదయ్య, ఈద కృష్ణ, కొడిచెర్ల రవి, గుడ్డేటి యాదగిరి, సతీష్ రెడ్డి, నీల మహేశ్వర్, వెంకటయ్య, తదితర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



# రాజేంద్రనగర్‌లో ప్రమాదాలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి






రంగారెడ్డి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్

**గండిపేట్(క్రైం మిర్రర్):** పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల నివారణకు అధికారులు చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ అన్నారు. రాజేంద్రనగర్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ అంబేద్కర్ విగ్రహం ఎదురుగా ఉన్న డివైడర్‌కు రాజేంద్రనగర్ ఎగ్జిట్ నుంచి వస్తున్న కారు ఢీకోని వెనకాల నుంచి వస్తున్న టూ వీలర్ వ్యక్తి గుద్దుకోని కుడి కాలుకి, ఎడమ చేతికి గాయం కావడంతో పాటు కారులోని మహిళకు తలకు గాయం అయిందన్నారు. రాజేంద్రనగర్ ఎగ్జిట్ ఉన్నందువల్ల ఎల్‌బీనగర్, దిల్‌సుఖ్‌నగర్, ఉప్పల్, శంషాబాద్ పాత పట్టణం వారికి సులభతరం కావడం వల్ల రోజు రోజుకు వాహనాల రద్దీ పెరుగుతుందన్నారు. రోడ్డు మధ్యలో డివైడర్ పనులు నడుస్తున్నందు వల్ల ఎక్కడా కూడా స్ట్రీట్ లైట్స్ లేవు గత సంవత్సరం నుంచి సెంటర్ లైట్లు లేక ప్రజలకు చాలా ఇబ్బందికరంగా ఉందన్నారు. జూన్ మాసంలోనే మనసాహిల్స్ పోయే దారి వద్ద ప్రమాదం జరిగిందన్నారు. అలాగే డిఆర్‌ఆర్ వద్ద యాక్సిడెంట్ అయిందన్నారు. వెటర్నరీ కాలేజీ వద్ద రాజేంద్రనగర్ నుంచి హిమాయత్‌సాగర్ ఎగ్జిట్ వరకు నెలకు రెండు మూడు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. రోడ్డు చిన్నగా ఉన్నందు వల్ల అతివేగంగా వచ్చే వాహనాదారులు ఇబ్బందిపడుతున్నారన్నారు. ఈ విషయాన్ని గతంలో జీహెచ్‌ఎంసీ, ట్రాపిక్ అధికారులను కలిసి విన్నవించామని అయిన ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఈ నెల అంతా కూడా బోనాల పండుగ ఉండడం వల్ల రోడ్డుపైన రద్దీ ఎక్కువనే ఉంటుంది. దయచేసి సంబంధించిన అధికారులు చర్యలు తీసుకోని ప్రజల సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నారు.





## విద్యార్థులకు నోటు బుక్స్ ఉపకరణ సామాగ్రి పంపిణీ

**చండూరు, క్రైమ్ మిర్రర్:** చండూరు మున్సిపాలిటీలోని నిరుపేద విద్యార్థులకు ప్రభుత్వ ఉపాధ్యాయుడు, సామాజిక కార్యకర్త గురిజ మహేష్ ఆధ్వర్యంలో కాంతి ఫౌండేషన్ ( హైదరాబాద్) స్థాపకులు కందుకూరి రాము సహకారంతో నోట్ బుక్స్, పాఠశాల ఉపకరణ సామాగ్రి ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు,సామాజిక కార్యకర్త గురిజ మహేష్, తండు వెంకన్న, గంజి హరిదాస్, గంట వెంకన్న, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రీడా ప్రాంగణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పెద్ద చెరువు సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న క్రీడా ప్రాంగణాన్ని మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పరిశీలించారు. ఈ ప్రాంగణంలో వాలీబాల్ కోర్టు, క్రికెట్ మైదానం, వాకింగ్ ట్రాక్ వంటి వసతులు నిర్మాణంలో ఉన్న నేపథ్యంలో అభివృద్ధి పనులను స్వయంగా సమీక్షించారు. అక్కడే ఉన్న క్రీడాకారులతో ముచ్చటిస్తూ, వారు ఎదుర్కొంటున్న అవసరాలు, సౌకర్యాలపై వివరంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రాంగణ అభివృద్ధిని మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేష్ గౌడ్, సిద్దాల బీరప్ప, మేకల రవీందర్ రెడ్డి, నర్సిరెడ్డి, ప్రవీణ్, రజాక్, పంతంగి మాధవి, వేణుగోపాల్ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





## డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు కృషి చేయాలి

రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జీ తోకల శ్రీనివాస్‌రెడ్డి

**గండిపేట్(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ బుద్వేల్ అంబేద్కర్ చౌరస్తాలో ఆరాంఘర్ చౌరస్తాలో నిర్వహించి భారత ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ వర్థంతది కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జీ తోకల శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన సామాజిక న్యాయ సాధనకుడు అని కొనియాడారు. ప్రదేశం కోసం తమ ప్రాణాలు సైతం అర్పించిన మహానుభావుడు అని గుర్తు చేశారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.





## హైదర్‌గూడ చౌరస్తాలో డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ జయంతి కార్యక్రమాలు

**గండిపేట్(క్రైం మిర్రర్):** డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి కార్యక్రమాలను ఆదివారం బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. అత్తాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు సులిగె వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కార్పొరేటర్ మొండ్ర సంగీతగౌరీశంకర్, నారగూడెం మల్లారెడ్డిలు ముఖ్యఅతిథులుగా పాల్గొని ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యం తరువాత భారత్‌లో జమ్మూ కాశ్మీర్ రాష్ట్ర విలీనం సందర్భంగా ప్రధాని నెహ్రూ అనుసరించిన దాగుడు మూతల వైఖరితో సమస్య చారపుండులా మారిందన్నారు. తన మిత్రుడు సేక్ అబ్దుల్లాకు అధికారం కట్టబెట్టే ఆలోచనలో భాగడంగా భారతదేశంలో ఏ రాష్ట్రానికి లేని ప్రత్యేకతలను ఆర్టికల్ 370 రూపంలో నెహ్రూ రక్షణ కల్పించారన్నారు. జమ్మూ కాశ్మీర్‌ను భారతదేశంతో సంపూర్ణంగా కలిపే మహాయజ్ఞంలో సమిధగా అహుతయ్యారు డాక్టర్ ముఖర్జీ అని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొమురయ్య, ప్రణవ భక్త సమాజం అద్యక్షుడు నర్సింహ్మా, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కాడెం సుధాకర్, అధికార ప్రతినిధి రాచూరి రాజశేఖర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు విజయ్‌కుమార్, బిట్కూరి సిద్ధేశ్వర్, జయానంద్‌రెడ్డి, జి.రాజు, నరేష్, పుల్లారెడ్డి, జైపాల్‌రెడ్డి, అశోక్, సతీష్, రవీందర్‌రెడ్డి, బాలకృష్ణ, విమల్‌శర్మ, అమృత, శ్రీను, వినోద్, ముఖేష్, బిలాదర్, ఆరంబాబు, సాదేవ్‌రెడ్డి, కె.రాజు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## వాంబే కాలనీలో డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ జయంతి, డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి కార్యక్రమాలు

**గండిపేట్(క్రైం మిర్రర్):** మైలార్‌దేవ్‌పల్లి డివిజన్-2 బీజేపీ అధ్యక్షుడు సూరెడ్డి వినయ్‌రెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి, శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి కార్యక్రమాలను నిర్వహించారు. వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మోదీ ప్రభుత్వం 11 ఏళ్ల విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా వాబే కాలనీలో స్థానికంగా మొక్కలు నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్‌యాదవ్, బీజేపీ పార్లమెంట్ ఎస్సీ మోర్చా కన్వీనర్ జోగి రవి, ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడికే రాజు,మాజీ ఎంపీటీసీ వై.నర్సిరెడ్డి, జి.లక్ష్మిరెడ్డి, రవికుమార్, అంజి, గుర్రం గణేష్, అరుణ్‌కుమార్, బాబుజీ, గణేష్, శ్రీకాంత్, కొండల్, ఎ.శివశంకర్, గౌరీ, హనుమంత్‌రెడ్డి, ప్రదీప్, నిఖిల్, జె.ప్రేమ్‌కుమార్, మోహన్, రాహుల్‌రెడ్డి, మగని శివ, డి.వేణుకుమార్, ఎస్.వినయ్‌రెడ్డి, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## బుద్వేల్‌లో డాక్టర్ శ్యామ్‌ప్రాసద్ ముఖర్జీ జయంతి

**గండిపేట్(క్రైం మిర్రర్):** భారతీయ జనతా పార్టీ రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు సందీప్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో శ్యామ్‌ప్రసాద్‌ముఖర్జీ జయంతి కార్యక్రమాన్ని బుద్వేల్ ఎన్‌పీపీటీఐ చౌరస్తాలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణముదిరాజ్, కోరని సదానంద్, హరికిషన్, జి.సోల్కర్‌రెడ్డి, కోరని క్రాంతి, బాబురావు, వనితరెడ్డి, బండారి బాలకృష్ణ, పద్మావతి, మల్లేష్, వెంకటేష్, తిరుమల్లేష్, శ్రీనివాస్‌రెడ్డి, రవికాంత్, వేణుగోపాల్, విజయ్‌యాదవ్, కవిత, రాజశేఖర్‌రెడ్డి, పవన్ పాల్గొన్నారు.

## త్యాగానికి ప్రతికగా మారుమోగిన మొహరం

### ఆట పాటలతో పీర్ల పండుగ కొలహాలం

**సంస్థాన్ నారాయణపురం, జూలై 06(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం లోని అన్ని గ్రామాలలో పీర్ల పండుగ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కులమతాలకు అతీతంగా ఆటపాటలతో పీర్ల పండుగను జరుపుకున్నారు. వారం రోజుల నుండి పీర్ల కొట్టాలలో ప్రతిష్టించి ఆదివారం రోజున బయటకు తీసి హిందువులు ముస్లింలు గ్రామ కూడలి ప్రజలు కలిసి డప్పు చప్పుడులతో ఉత్సాహంగా ఊరేగించారు.యువకులు పెద్దలు ఆటలాడుతూ సంతోషంగా పండుగను జరుపుకున్నారు. పీర్లకు కుడకా, ఉద్, బెల్లం పిండి వంటలతో నైవేద్యం సమర్పించి పురవీధుల గుండా ఊరేగింపుతో తిరగడంతో దుకాణదారులు ఇంటి యజమానులు చందా రూపంలో దట్టిలను కప్పి మొక్కులను తీర్చుకున్నారు. అన్ని గ్రామాలలో వైభవంగా ఈ పండుగను జరుపుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామలల్లో ప్రజలు, యువకులు, పెద్దలు పాల్గొన్నారు



## మణికొండలో ముగిసిన బాస్కెట్ బాల్ ఛాంపియన్‌షిప్ క్రీడా పోటీలు



**గండిపేట్(క్రైం మిర్రర్):** మణి కొండ మున్సిపాలిటీ పరిధిలోని ఫ్యూచర్ కిడ్స్ స్కూల్ ఆధ్వర్యంలో ఆంధ్ర, తెలంగాణ జోన్%-%ఈ బాస్కెట్ బాల్ ఛాంపియన్ షిప్ క్రీడా పోటీలు అల్కాపూర్‌లో గల జయశంకర్ పార్కులో శ్రీనివాస్ నిర్వహించారు. 14 బాలికల జట్టులు పోటీలలో పాల్గొనగా అండర్ 14, 16లలో మొదటి స్థా ఫ్యూచర్ కిడ్స్ స్కూల్ కైవసం చేసుకున్నారు. రెండవ స్థానంలో నాసిర్ బాలికల పాఠశాల సాధించగా తదనంతరం అండర్ 17లో మొదటి ఆస్థనం ఫ్యూచర్ కిడ్స్ స్కూల్, రెండవ స్థానం నాసిర్ బాలికల పాఠశాల ఆసధించారని ఫ్యూచర్ కిడ్స్ స్కూల్ డైరెక్టర్ శైలజరావు, మణికొండ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి కోఆర్డినేటర్ శ్రీనివాస్‌రావు, కోశాధికారి హరనాథ్‌రెడ్డి, ఆటల పోటీలకు సంబంధించిన ఇంటర్ నేషనల్ కోచ్ అరబిందో, రిఫరీ వినోద్‌కుమార్, రాజిరెడ్డి, నార్మన్‌లు తెలిపారు. ఆదివారం బాలల బాస్కెట్ బాల్ క్రీడా పోటీలలో మొత్తం 15 జట్టులు పాల్గొనగా ముఖ్యఅతిథిగా మణికండ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ముఖ్య సలహాదారులు అందె లక్ష్మణ్‌రావు, చీఫ్ పాట్రన్, స్థానిక మాజీ కౌన్సిర్ నవీన్‌కుమార్‌లు పాల్గొన్నారు. ఈ పోటీలో ఫ్యూచర్ కిడ్స్ సూఖ్కల్ క్రీడాకారులతో పాటు సుజాత, నాసిర్, గీతాంజలి వేధిక, ఇంటర్ నేషనల్, కల్పా స్కూల్‌వారు పాల్గొన్నారు. ఆదివారం అంతిమ ఫలితాలలో అండర్ 14, 17, 19లలో మొదటి స్థానం ఫ్యూచర్ కిడ్స్ స్కూల్, రెండవ స్థానం నాసర్ పాఠశాలలు నిలిచాయి. ఈ పోటీలలో ఉత్తమంగా ఆట ఆడిన వారిని నేషనల్ లెవెల్ పోటీలకు పంపడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.







## డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించినా ధర్మపురి నియోజకవర్గ మాజీ కన్వీనర్ కస్తూరి సత్యం...!

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** గొల్లపల్లి మండలం వెనుగుమట్లగ్రామంలో డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా భారతదేశ ఐక్యత సమగ్రత కోసం ప్రతిక్షణం పరితపించిన మహా నాయకుడు అన్ని అన్నారు. మండల పార్టీ నాయకుల తో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి గ్రామ పెద్దమ్మ తల్లి ఆలయ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం కస్తూరి సత్యం మాట్లాడుతూ కాశ్మీర్ భారతదేశంలో అంతర్భాగమేనని ఈ దేశంలో దో ప్రధాన్ (ఇద్దరు ప్రధానులు) దో సంవిధాన్(రెండు రాజ్యాంగాలు) దో నిషాన్ (రెండు జెండాలు) లకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప నాయకుడు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారని తెలిపారు. నరేంద్ర మోడీ నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ గారి ఆలోచనల మేరకు 370 అధికరణం రద్దుచేసి కాశ్మీరు భారత్ లో అంతర్భాగమేనని ప్రపంచానికి చాటి చెప్పిందని గుర్తు చేశారు 1951 లో డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ గారు ఏర్పాటు చేసిన నాటి జన సంఘ్ యే నేటి భారతీయ జనతా పార్టీ అని ఆయన ఆలోచనలకు ఆశయాలకు అనుగుణంగా వికసిత భారత్ లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ కొక్కు లక్ష్మణ్ పార్టీ మండల కార్యదర్శి సాయిని రాజకుమార్ పార్టీ సీనియర్ నాయకులు ఏలేటి లింగారెడ్డి బైరం నారాయణ భీమ మహేష్ ఏలేటి స్వామిరెడ్డి బరిగెల భూమయ్య సంకటి గంగారాజం తాడూరి బ్రహ్మం అనుమాండ్ల రాఘవరెడ్డి సాంబారి శ్రీనివాస్ సామ అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆరాంఘర్ చౌరాస్తాలో బాబు జగ్జీవన్‌రామ్ 39వ వర్ధంతి

గండిపేట్(క్రైం మిర్రర్): మహనీయుల జయంతుల ఉత్సవ కమిటీ అధ్యక్షుడు ఎడ్లకాడి సూర్యం ఆధ్వర్యంలో ఆరాంఘర్ చౌరాస్తాలో డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ 39వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైలార్ దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్ పాల్గొని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ సమానత్వం కోసం పోరాడిన మహానేతకు అందరూ హృదయపూర్వకంగా నివాళులు అర్పించాలన్నారు. బాబు జగ్జీవన్‌రామ్ భారత రాజకీయాల్లో చిన్న వయస్సులోనే అపూర్వమైన స్థానం దక్కించుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నోముల రాముయాదవ్, సోమ శ్రీనివాస్‌గుప్తా, గుమ్మడి కుమార్, ఈర్ల ప్రవీణ్, దుర్గేష్, కొంపల్లి జగదీష్ నేత, సునీల్, వెంకటరమణ, భాస్కర్, మహిళా నాయకులు సరిత, భూదేవి, అరుణరెడ్డి, ఈశ్వర్ నేత, యేశాల వెంకటేష్, మహేష్, శంకర్, జగన్, యాదగిరి, అశోక్, పోతరాజు, రమేష్, నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులు అపోహలు వీడాలి

## పనికి రాని చెట్లు తొలగించి కొత్త మొక్కలను నాటుతున్నాం

వైస్ ఛాన్సలర్ జానయ్య

గండిపేట్(క్రైం మిర్రర్): రాజేంద్రనగర్ అగ్రికల్చర్ యూనివర్సిటీలో మొట్టమొదటి వృక్షోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని వైస్ ఛాన్సలర్ జానయ్య సమావేశాన్ని ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రాత్రి బోటానికల్ గార్డెన్ పరిసరాల్లో జరిగిన భారీ వృక్షాల తొలగింపు చర్యలు విద్యార్థుల్లో కొన్ని అపోహలను కలిగించాయన్నారు. హెచ్ఎండిఏ అధికారులు పనికి రాని వృక్షాలను తొలగించి, మంచి రకమైన వృక్షాలను నాటే కార్యక్రమంలో భాగంగా ఈ చర్యలు తీసుకున్నామన్నారు. అర్ధరాత్రి జరిగే పనుల వల్ల కొన్ని మిస్ కమ్యూనికేషన్లు ఏర్పడి విద్యార్థులు ఆందోళనకు లోనయ్యారన్నారు. పాత వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడం వల్ల అపోహలు పుట్టినట్లు స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగే వృక్షోత్సవం రాష్ట్రంలో యూనివర్సిటీ స్థాయిల మొదటిసారిగా జరుగుతున్నాయన్నారు. 150 ఎకరాల విస్తీర్ణంలో వృక్షాలు నాటేందుకు ఏర్పాట్లు పూర్తి కాగా ఇది విద్యార్థుల పర్యావరణ చైతన్యానికి పెద్ద పుంతలు తొక్కే కార్యక్రమమని వైస్ చాన్సలర్ వివరించారు. అలాగే రాబోయే రోజుల్లో డిగ్రీ కోర్సుల ఏర్పాటు, విద్యా అభివృద్ధికి చర్యలు తీసుకోవడం మా బాధ్యత అని అన్నారు.



# రాజేంద్రనగర్ సర్కిల్ జై భీమ్ జై రామ్ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి



గండిపేట్(క్రైం మిర్రర్): భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ముఖ్యభూమిక పోషించిన డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ సేవలు ఎంతో గొప్పవని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. మహనీయుల జయంతి కమిటీ అధ్యక్షుడు ఎడ్లకాడి సూర్యం అధ్యక్షతన ఆరాంఘర్ చౌరాస్తాలో బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జీ తోకల శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్, యూత్ అధ్యక్షులు అక్కెం రఘుయాదవ్, కోరని దయానంద్, పలుగుచెరువు మహేష్, ధనుంజయ్, పోనమోని మల్లేష్‌యాదవ్, కోలన్ సుభాష్‌రెడ్డి, జాలిగం చిత్తారీ, నోముల రాముయాదవ్, డాక్టర్ శ్రీరాములు, పోయిల మోహన్‌రావు, పోతురాజు యాదయ్యమాదిగ, నాన్నగారి రాంచందర్‌మాదిగ, భూదేవి, అరుణరెడ్డి, సరిత, మహేష్, గోల్కొండ రాజుకుమార్, యాదయ్య, బాబురావు, ఎడ్లకాడి చంద్రశేఖర్, గౌతమ్, జనార్ధన్, సుమన్, చిరంజీవి, ఆదిరాల శ్రీనివాస్, నర్సింగ్‌రావు, దాసరి రమేష్, గడ్డం సామెల్, వీర్లపల్లి నవీన్, సికిందర్, వివిధ సంఘాలుప, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







## తొలి ఏకాదశి సందర్భంగా ఎల్లమ్మ అమ్మవారి శాఖాంబరి పూజలు

గండిపేట్(క్రైం మిర్రర్): మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని మణికొండ బీరప్ప మల్లన్న స్వామి ఆలయంలో తొలి ఏకాదశి సందర్భంగా ఎల్లమ్మ అమ్మవారి శాఖాంబరి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ప్రాంతాలకు చెందిన భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ పూజల్లో కురుమ సంఘం అధ్యక్షులు సి.బీరప్ప, ప్రధాన కార్యదర్శి ఈ.వెంకటేశ్వరరావు, కోశాధికారి గణేష్, కమిటీ సభ్యులు ఈ.యాదయ్య, బి.శ్రీరాములు, డి.బాబు, బి.ముత్యాలు, జె.లక్ష్మయ్య, డి.కృష్ణ, బి.శంకర్, బి.ఆంజనేయులు, డి.లక్ష్మణ్, జి.మల్లేష్, బి.సదానంద్, జె.భిక్షపతి, బి.శివకుమార్, బి.బీరప్ప, చంద్రప్రకాష్, కృష్ణ, శ్రావణ్, శ్రీకాంత్, నవీన్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## మణికొండ క్వార్టర్స్ నుంచి గోల్కొండ అమ్మవారికి తొట్టెల ఊరేగింపు

గండిపేట్(క్రైం మిర్రర్): మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని మణికొండ క్వార్టర్స్ నుంచి గోల్కొండ జగదాంభిక మహంకాళీ అమ్మవారికి తొట్టెల సమర్పించారు. ఈ సందర్భంగా అమ్మవారి తొట్టెల పూజా కార్యక్రమాన్ని నిర్వహించి ఊరేగింపుగా గొల్కొంతకు తరలివెళ్లారు. మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కె.నరేందర్‌రెడ్డి, నాయకులు సి.బీరప్ప, రవికాంత్‌రెడ్డి, కేశవచారి, శివ, దయానంద్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

